తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి   వికారాబాద్

శనివారం

23 ఆగస్టు 2025

Follow :





## తెలంగాణ గ్రామీణ బ్యాంకులో

# దొంగలు పడ్డారు!

### ఫోర్జరీ సంతకాలతో రూ. 6.04 లక్షలు స్వాహా

- ఖాతాదారు ఫిర్యాదుతో వెలుగు చూసిన వైనం
- తాండూర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు
- పోలీసు అదుపులో ముగ్గురు నిందితులు
- వివరాలు వెల్లడించిన తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరావు


మెయిన్‌లో..




# ప్రజల ఆరోగ్యాన్ని రక్షించండి

- జవహర్ నగర్‌లో చెత్త లారీల రాకపోకలు నిలిపివేయాలి
- రంగుల శంకర్ రాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి మోర్చా


5


# దేశ భవిత యువత భుజస్కందలపై..



- యువత ఆర్థికగా ఎదగాలని.. ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది
- దేశ యువత కష్టపడితే ప్రపంచంలోనే అత్యధిక అభివృద్ధికర దేశం భరత దేశమే
- మేడిపల్లి నూతన శ్రీ సాయి ఇంటీరియల్ ఎంటర్ప్రైజెస్ ప్రారంభోత్సవంలో మంత్రి సీతక్క

**ఘట్కేసర్, ఆగస్టు 22, జనం సాక్షి :** దేశానికి వెన్నెముక రైతు ఎలాగో, దేశాభివృద్ధికి యువత కృషితో, పట్టుదలతో అభివృద్ధిని సాధించాల్సిన అవసరం అంతే వుందని, ప్రపంచ దేశాలలో ఉన్న యువత కంటే భారతదేశంలోని యువత శాతం అత్యధికంగా ఉన్నదని, దేశ భవిత యువత భుజస్కందలపై వుంది, యువత ఆర్థికగా ఎదగాలని,.ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఆ యువత మొత్తం కష్టపడితే ప్రపంచంలోనే అత్యధిక అభివృద్ధి దేశంగా తయారవుతుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో యువత స్వయంకృషితో ముందుకు వచ్చి ఎదగాలనీ,. అందుకు ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తుందని, యువకులు ఉన్నత విద్యను చదువుకోవడంతో పాటు, సమాజంలో పైకి రావాలని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి ఇంటీరియల్, ఎంటర్ప్రైజెస్ వాణిజ్య సంస్థను ఈ సందర్భంగా ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ఉద్యోగాల కోసం వేచి చూడకుండా తనకు నచ్చిన పనిని ఉపాధిగా మనసుకుని తాను పైకి రావడంతో పాటు పదిమందికి ఉపాధి కల్పించడం సంతోషదాయకమన్నారు. ములుగు ప్రాంతంలో పుట్టి పెరిగిన తరుణ్ అనే యువకుడు హైదరాబాద్ నగరానికి వచ్చి తనకు తెలిసిన విద్యలో ఇంటీరియర్స్, ఎంటర్ప్రైజెస్ డెకరేషన్స్ వాణిజ్య సంస్థ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. స్థాపించిన వ్యాపారంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అందుబాటు ధరల్లో ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి- బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోడూరి రమేష్ గౌడ్ , మార్క్ సాయి గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి నూతన తహసిల్దార్‌గా కే.రమేష్



**తలకొండపల్లి ఆగస్టు 22(జనంసాక్షి):** తలకొండపల్లి నూతన తహసీల్దార్‌గా కె.రమేష్‌ను నియమించినట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ తహసీ ల్దార్‌గా పనిచేసిన నాగార్జున ఓ రైతు నుంచి లంచం తీసుకుంటూ ఇటీవలే ఏసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడడంతో ఖాళీగా వున్న స్థానంలో కొందుర్గు తహసీల్ధార్‌గా విధులు నిర్వహిస్తున్న కె.రమేష్‌ను తలకొండపల్లి నూతన తహసీల్ధార్ గా నియమించారు. శనివారం పదవి బాధ్యతలు చేపట్టనున్నారు.

# సీపీఐ అగ్రనేత సురవరం కన్నుమూత

- హైదరాబాద్‌లో అనారోగ్యంతో కన్నుమూత
- విద్యార్థి నాయకుడి నుంచి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సురవరం ప్రస్థానం
- తెలంగాణ ఉద్యమానికి మద్దతు ఇచ్చిన ప్రముఖ నేత
- నల్లగొండ నుంచి రెండుసార్లు లోక్‌సభ సభ్యుడిగా ఎన్నిక
- సురవరం మరణంపై పలువురు నేతల సంతాపం


7




# రండి కదలి రండి రాజాధికారాన్ని సాధిద్దాం

- ఆర్ కృష్ణయ్య చేస్తున్న సత్యాగ్రహదీక్షకు మద్దతుగా నిలబడదాం
- 25న హైదరాబాద్ ఇందిరా పార్క్ కు బీసీలంతా కదులుదాం
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్



తాండూరు అగస్టు 22(జనంసాక్షి)బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్దా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపట్ట బోయే సత్యాగ్రహ దీక్షకు బీసీలంతా పెద్ద ఎత్తున తరలిరావా లని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వైఖరితో కాకుండా సామరసపూర్వకంగా చర్చలు జరపాలన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం తన పూర్తి అధికారాలు ఉపయోగించుకోకుండా కేంద్రంపై నెట్టి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుందని రిజర్వేషన్లు అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగం కల్పించిందని అన్ని పార్టీల మద్దతుతో రిజర్వేషన్లు అమలు చేసే మార్గాలను రాష్ట్ర ప్రభుత్వం చూడాలని అన్నారు .గత 50 ఏళ్లుగా ఆర్ కృష్ణయ్య నేతృతంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు రాజీలేని పోరాటం చేస్తున్నారని, ఆర్ కృష్ణయ్య ఉద్యమాల ద్వారా నేడు తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్లు, గురుకుల పాఠశాలలు, విద్యార్థుల ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ల పెంపు, విద్యార్థులకు సన్న బియ్యం ఇలా అనేకం సాధించామని ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కొరకు ఆర్ కృష్ణయ్య చేస్తున్న సత్యాగ్రహ దీక్షకు అన్ని కుల సంఘాల నాయకులు బీసీ యువకులు మహిళలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని రాజ్ కుమార్ పిలుపునిచ్చారు.

## ఓయూ విద్యార్థి నేత తిరుపతిని అర్ధరాత్రి అరెస్ట్ చేసిన పోలీసులు



**ఓయూ ఆగస్టు 22 (జనంసాక్షి):** తెలంగాణ బంద్‌కు ప్రయత్నించిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతిని, గురువారం అర్ధరాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. బంద్‌కు మద్దతు పెరగడంతో తిరుపతిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, అతన్ని నల్లకుంట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విద్యార్థి నేతను అర్ధరాత్రి అరెస్ట్ చేయడం సరికాదని, తిరుపతి, వేణుగోపాల్‌ను వెంటనే విడుదల చేయాలని ఓయూ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిది

- కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపేట ఆనంద్ కుమార్




**దోమ ఆగస్టు 22 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామం లో కాటికే భవాని స్వప్న కు 17000/-వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపేట ఆనంద్, సెక్రెటరీ రవీందర్ రెడ్డి, కొత్తపేట రాఘవేందర్, బాలు, చెన్నయ్య, ఎర్ర ఈశ్వయ్య, నరేష్, అంజలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ




**దోమ ఆగస్టు 22 (జనంసాక్షి):** పిఆర్‌టియు టీఎస్ దోమ మండల శాఖ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ బాయ్స్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీపీఎస్ మహాధర్నా పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆర్.కేశవులు మాట్లాడుతూ సెప్టెంబర్ 1 ఇందిరా పార్క్ దగ్గర రాష్ట్ర శాఖ తలపెట్టిన సీపీఎస్ మహాధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయ సోదర, సోదరీమణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసి ఓ పిఎస్ అమలుపరచాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 2004 తరువాత నియామకం అయినా ఉద్యోగులకు కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం శాపంగా మారిందని గుర్తు చేశారు. సిపిఎస్ అంతం పిఆర్‌టియు పంతం అనే నినాదంతో శాంతియుతంగా 25 వేల మందితో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. ప్రవీణ్ సింగ్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర బాధ్యులు వేణుగోపాల్, వెంకటయ్య, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, స్వాతి, నైమొద్దీన్, రామచంద్ర రెడ్డి, సతీష్ కుమార్, ఎల్లారెడ్డి,ముజీబ్, బుచ్చిబాబు,అనంతయ్య గోపాల్, రాములు,బాలు,సర్దార్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇ డి.సెట్.. మరోవారం వరకు ఛాన్స్!




**ఓయూ ఆగస్టు 22 (జనంసాక్షి):** ఇడి సెట్-2025 పరీక్షల ఉత్తీర్ణులై మొదటి ఫేజ్-1 కాలేజీ పొందిన వారు, ఆయా కాలేజీలలో రిపోర్టు చేయడా నికి గడువు మరో వారం రోజుల వరకు ఉండే అవకాశం ఉన్నట్లుగా ఉస్మాని యా యూనివర్సిటీ ఉన్నత వర్గాల సమాచారంగా తెలిసింది.ఆగస్టు 20వ తేదీన లాస్ట్ తేదీ అని ప్రకటించినప్పటికీ, అలాట్మెంట్ కాలేజీ ఫీజు చెల్లిం చడానికి ఇప్పటికీ వెబ్ సైట్ ద్వారా అవకాశం కల్పించారు.

## గ్రామస్తుల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు

- పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్



**యాచారం, ఆగస్టు 22(జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో పనుల జాతర 2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పనులను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలి గోరిగే మల్లయ్య ను పంచాయతి కార్యదర్శి శాలువాతో సత్కరించారు . ఈ సందర్భంగా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో నీటి వనరుల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందని, రీచార్జ్ పిట్స్ ద్వారా భూగర్భ జలాల నిల్వలు పెరగడంతో పాటు గ్రామ ప్రజలకు తాగునీరు మరియు సాగునీటి అవసరాలు తీర్చడానికి ఇవి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అలాగే, పనుల జాతర ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులు సమాజంలో సుస్థిరమైన అభివృద్ధికి దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు నెర్ర శ్రీశైలం, ఎం.యాదగిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు మరియు వర్కర్లు, ఆశా వర్కర్లు, స్వయం సహాయక సమూహాల సభ్యులు, కారోబార్ మహేందర్, పంచాయతీ కార్యాలయ సిబ్బంది సాయి కిరణ్, అశోక్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఫిలిం సిటీ అక్రమ ఆక్రమణలపై సిపిఎం ఫిర్యాదు

- ప్రభుత్వ భూములు, చెరువులను రక్షించాలని కలెక్టర్‌ను కోరిన నేతలు



**అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు 22 (జనంసాక్షి):** అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని ఫిలిం సిటీ యాజమాన్యం వేముల కత్వా, ఇందిరా సాగర్, పటేల్ కుంట ఎఫ్‌టిఎల్ ప్రాంతాల్లో భారీగా గోడలు నిర్మించి ప్రభుత్వ భూములు, చెరువులను ఆక్రమించిందని సిపిఎం పార్టీ నేతలు ఆరోపించారు. ఈ మేరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, కార్యదర్శివర్గ సభ్యులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ – ఫిలిం సిటీ యాజమాన్యం వేముల తత్వ ఎఫ్‌టిఎల్‌పై భారీగా గోడలు కట్టి ఆక్రమించిందని, పటేల్ కుంట ఎఫ్‌టిఎల్ బప్పర్ జోన్‌లో ప్రధాన గేటు కోసం రహదారి వేసి కబ్జా చేసిందని తెలిపారు. ఇదే విధంగా ఇందిరా సాగర్ చెరువును కూడా ఆక్రమించారని, ప్రభుత్వ భూములు సర్వే నెంబర్ 307లో 60 ఎకరాలకు పైగా ఉండగా, అందులో 20 ఎకరాలు ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా సర్వే నెంబర్ 301లో అనాజ్‌పూర్ ఎస్సీ రైతులకు ఇచ్చిన 6 ఎకరాలను కూడా ఫిలిం సిటీ గేటు లోపల పెట్టుకొని రైతులను లోపలికి రానీయడంలేదని, కోర్టు ఆర్డర్ పేరుతో తమ ఆధీనంలో ఉంచుకున్నారని ఆరోపించారు. అలాగే సర్వే నెంబర్ 251లో మరో పది ఎకరాలను ఆక్రమించుకున్నారని తెలిపారు."ఫిలిం సిటీ యాజమాన్యం అంటే చుట్టుపక్కల ప్రజలకు గౌరవం ఉంది. అలాంటి వారు ప్రభుత్వ భూమిని ఆక్రమించకుండా, సర్వే చేయించి అర్హులైన పేదలకు ఇవ్వాలి. అప్పుడే వారి గౌరవం నిలుస్తుంది" అని నేతలు సూచించారు.ఇక అనాజ్‌పూర్ చెరువులు కేవలం గ్రామానికే కాకుండా దాదాపు పది గ్రామాలకు నీరు అందిస్తున్నాయని, ఇవి కబ్జాకు గురైతే వెయ్యి ఎకరాల పంటలు దెబ్బతింటాయని తెలిపారు. చెరువులు, ప్రభుత్వ భూములను రక్షించేందుకు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు వరకాల ముత్యాలు, గ్రామ నాయకులు ఎలుకపెల్లి మహేష్, బాలరాజ్, కావలి రాములు, మల్లయ్య, ఇంజమూర్ రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలు మూసివేయాలి

- సిఐటియు చందన వెల్లి పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ అల్లి దేవేందర్..



**షాబాద్, ఆగస్టు 22 (జనంసాక్షి):** కలుషిత రసాయనాలు వెదజల్లే పరిశ్రమలను మూసివేయాలని, మూగజీవుల ప్రాణ నష్టానికి కారణం అయిన కుందన్ పరిశ్రమను వెంటనే మూసివేయాలని సిఐటియు చందన వెల్లి పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ అల్లి దేవేందర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చందన వెల్లి రెవెన్యూలో గల కుందన్ పరిశ్రమ ముందు గ్రామస్తులు చేపట్టిన ఆందోళనకు మద్దతు తెలిపి. ఇన్స్పెక్టర్ కాంతారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... చందన వెల్లి పారిశ్రామిక ప్రాంతంలో నడుస్తున్న కుందన్ పరిశ్రమ నుండి కలుషితమైన రసాయనాలు కలిసిన నీరు వల్ల అనేక మూగజీవులు మృతి చెందాయని, పంట పొలాల్లోకి చేరడంతో పూర్తిస్థాయిలో పంట నాశనం అవుతుందని అన్నారు. పరిశ్రమ నుండి విడుదల చేసే గాలి పొగ వలన గ్రామంలో చిన్న పిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. మూగజీవుల మృతికి కారణమైన కుందన్ పారిశ్రామిక యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పరిశ్రమ శాఖ కుందన్ పరిశ్రమను సందర్శించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పరిశ్రమ ముందు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు సిహెచ్ భీమయ్య, అరుణ్‌కుమార్, గోపాల్ పూర్తిస్థాయిలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిది



**దోమ ఆగస్టు 22 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపేట ఆనంద్..వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో కాటికే భవాని స్వప్న కు 17000/-వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపేట ఆనంద్, సెక్రెటరీ రవీందర్ రెడ్డి, కొత్తపేట రాఘవేందర్, బాలు, చెన్నయ్య, ఎర్ర ఈశ్వయ్య, పాల్గొన్నారు.

## వినాయక మండపాల అనుమతి తప్పనిసరి

- కొడంగల్ ఎస్సై.సత్య నారాయణ




**కొడంగల్ ,ఆగస్టు22 (జనంసాక్షి):** వినాయక మండపాల ఏర్పాటు చేసేవారు తప్పని సరిగా పోలీస్ స్టేషన్లో అనుమతి తీసుకోవాలని కొడంగల్ ఎస్సై జీవీ సత్యనారాయణ సూచిం చారు.ఈ సందర్భంగా ఎస్సై కొడంగల్ పోలీస్ స్టేషన్లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత శాంతి భద్రతల పరిరక్షణ కోసం గణేష్ మండపాల నిర్వాహకులు తప్పని సరిగా పోలీస్ శాఖ రూపొం దించిన ఆన్లైన్ పోర్టల్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు.ఈ ఆన్లైన్ నమోదు కేవలం భద్రత బం దోబస్తు ఏర్పాటు కోసం మాత్రమేనని దీనికి ఎటువంటి రుసుము చెల్లించిన అవసరం లేదని ప్రతి మండపం యొక్క సమాచారం అం దు బాటులో ఉంటే అత్యవసర పరిస్థితుల్లో లేదా ఎలాంటి అవాం ఛ నీయ సంఘటన జరగకుండా ముందస్తుగా భద్రత చర్యలు తీసు కో వడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని స్థానిక ఎస్సై తెలిపారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి,ఆగస్టు22(జనంసాక్షి):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ పేర్కొన్నారు.డివిజన్ పరిధిలోని రామాంజనేయ నగర్ లో 16 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ఆర్సీసీ పైపులైన్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, దశాబ్ద కాలంగా అన్నపూర్ణ సొసైటీ శివగంగా రామాంజనేయ నగర్ తదితర ప్రాంతాలలో మహేంద్ర హిల్స్ నుంచి వచ్చే మురుగునీటితోపాటు వర్షాకాలంలో వర్షపు నీరు పొంగిపొర్లి కాలనీలలో ప్రవహించడంతో ఆ సమస్య పరిష్కారానికి ఆర్సీసీ పైపుల నిర్మాణ పనులను చేపట్టామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఏఈ దివ్య జ్యోతి, నాయకులు మేకల రాము యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బైరు అనిల్ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలా.. పనుల జాతర

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**శంకర్ పల్లి ఆగష్టు 22 (జనంసాక్షి):** మండలంలోని అన్ని గ్రామాలలో పనుల జాతర లో భాగంగా అన్ని గ్రామాలలో పనులు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మహాలింగాపురం గ్రామానికి చెందిన బోడ వెంకటయ్య ప్రభుత్వం నిర్వహిస్తున్న పనుల జాతర 2025 లో భాగంగా నూతనంగా నిర్మించిన కోళ్ల ఫారం ను ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో మండలంలో 26 లక్షల గాను పనులు ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా మోకిల గ్రామంలో డ్రైన్ అండ్ ఇంకుడు గుంతలకు మరియు పొద్దుటూరు గ్రామంలో అంగన్వాడి భవనంకు భూమి పూజలు ఈ విధంగా సంబంధిత అధికారులు ఆయా గ్రామాలలో పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, కాడిగారి రాజశేఖర్ రెడ్డి, బొప్పే చంద్రయ్య, గండు మాణిక్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి తాసిల్దార్ సురేందర్, ఇన్చార్జ్ ఎంపీడీవో గోపాల కృష్ణ, ఎంపీఓ గిరిరాజ్, ఏపివో నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# బూత్ కమిటీ ఏర్పాటు

- మండల బిజెపి మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్



**షాబాద్, ఆగస్టు 22 (జనంసాక్షి):** ఇంటింటి ప్రచారంతో పార్టీ భావాజాలన్నీ విస్తరించే దిశగా కృషి చేస్తామని మండల బిజెపి మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోపి గడ్డ లో బూత్ కమిటీ నిర్వహించి ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. బిజెపి ప్రభుత్వం అమలు పరుస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళున్నామన్నారు. వచ్చే స్థానిక సంస్థల గెలిపి లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కిసాన్ మోర్చా మాజీ అధ్యక్షులు రవి గౌడ్, రాజు ముదిరాజ్, ప్రశాంత్, మహేందర్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళిత వాడాలంటే అంటే అంత చులకన

– కీసరి నర్సిరెడ్డి



**హయత్ నగర్, ఆగస్టు 22 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) హయత్ నగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో సాహెబ్ నగర్ లోని అజ్మాయిగూడ దళిత వాడలో సర్వే నిర్వహించామని సిపిఎం హయత్ నగర్ సర్కిల్ కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి తెలిపారు. ఈ సర్వే లో విస్తుపోయే నిజాలు తెలిసాయని గత పది సంవత్సరాల నుండి రోడ్డులో డ్రైనేజ్ వాటర్‌తో నిండి ప్రవహిస్తుంటే, పోవడానికి, రావడానికి వీలు లేకుండా ఉన్నదని వారు అన్నారు. డ్రైనేజ్ నీరు రోడ్డుకు అడ్డంగా ఉండి రుచ్చ గుంటలుగా మారి, కాలనీ వాసులు స్థానిక కార్పొరేటర్ లచ్చిరెడ్డి, గతంలో ఉన్న కార్పోరేటర్, స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి, అనేక పర్యాయాలు విన్నవించుకున్న వారు మా సమస్యను పట్టించుకోవడంలేదని వారు ఆవేదం వ్యక్తం చేశారు. దళిత వాడాలంటే వీరికి అంతా చులకనగా ఉన్నదని, ఇన్ని సంవత్సరాల నుంచి ఈ కాలువని తొలగించకుండా బజారులో ప్రవహిస్తున్నదని వారికి విన్నవించుకున్న ఫలితం లేదన్నారు. వారు దళితులంటే ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు ఎందుకు ఈ చిన్న చూపు అని వారు ప్రశ్నించారు? కావున తక్షణమే జిహెచ్ఎంసి కమిషనర్, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ మురికి కాలువలో జోక్యం చేసుకొని మురికి కాలువను బాగు చేసి నీరు వెళ్లిపోయే విధంగా కాలువను బాగు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ హయత్ నగర్ సర్కిల్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డ్రైనేజీ నీటిలో దోమలు విపరీతంగా పెరిగి మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ లాంటి విష జ్వరాల బారిన పడుతున్నారని వారు అన్నారు. జిహెచ్ఎంసి, హెల్త్ అధికారులు జోక్యం చేసుకొని, ప్రజల బాధలను తొలగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో భవిష్యత్తు లో స్థానిక ప్రజలను సమీకరించి జిహెచ్ఎంసి కార్యాలయాన్ని, ప్రజా ప్రతినిధులను కార్పొరేటర్, ఎమ్మెల్యే ఇళ్లను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. తక్షణమే ఈ దళితవాడ సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం హయత్ నగర్ సర్కిల్ కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి సర్కిల్ కమిటీ సభ్యులు కొత్త గణేష్ గౌడ్, కాలనీ వాసులు బోడా శ్రీనివాస్, పారంద కృష్ణ, శేకర్, ఆనంద్, గంగని సుశీల, జనగా సుక్కమ్మ, ఎరుకల భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గురు నానక్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అప్లికేషన్స్ పై జాతీయ సదస్సు

**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 22(జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ విద్యా సంస్థలో ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఆగస్ట్ 20 నుండి 22 వరకు మూడు రోజుల పాటు అత్యాధునిక విద్యుత్ వాహన సాంకేతికత కోసం క్వాంటం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పైన జాతీయ సదస్సును విజయవంతంగా నిర్వహించడం జరిగింది, సాంకేతిక విద్యలో ప్రాంతీయ భాషల సమన్వయాన్ని ప్రోత్సహించడంతో పాటు, భవిష్యత్తులో ఇంజినీరింగ్ , ఆవిష్క రణలను నిర్వచించే ఆధునిక సాంకేతికతలపై దృష్టి సారించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ సదస్సులో ఐఐటీలు, నీట్ ల నుండి వచ్చిన ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యావేత్తలు పాల్గొన్నారు. విద్యుత్ వాహన సాంకేతికతలో క్వాంటం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావాన్ని వారు విశ్లేషించారు. వాహనాల డేటా విశ్లేషణ కోసం క్వాంటం ఆల్గోరిథమ్స్, ఏ1 ఆధారిత స్మార్ట్ గ్రిడ్ మరియు ఛార్జింగ్ మౌళిక సదుపాయాలు, మెషిన్ లెర్నింగ్ ఉపయోగించి బ్యాటరీ సామర్థ్యాన్ని మెరుగు పరచడం ,విద్యుత్ వాహనాల్లో రియల్ టైమ్ డయాగ్నోస్టిక్స్ మరియు ముందస్తు సంరక్షణ వ్యవస్థలను అభివృద్ధి చేయడం వంటివి ప్రముఖంగా ఉన్నాయి. సదస్సులో: టెక్నికల్ సెషన్లు, ప్యానెల్ చర్చలు, పేపర్ ప్రెజెంటేషన్లు నిర్వహించబడ్డాయి. వీటిలో అనేక అంశాలు ప్రాంతీయ భాషలలోనూ సాగడం ద్వారా లక్ష్యాలకు అనుగుణంగా బహుభాషా సాంకేతిక చర్చను ప్రోత్సహించడానికి అనువైన వేదికగా ఉందని పాల్గొన్న ప్రతినిధులు తెలియ చేసారు. ఈ సదస్సు సంయుక్త పరిశోధన అవకాశాలు, ప్రాంతీయ భాషలలో సాంకేతిక ప్రచురణలు, భారతీయ భాషలలో విద్యా వనరుల అభివృద్ధికి వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ వై వి బాలరామ కృష్ణారావు, కో కన్వీనర్




ఎస్ రాజేందర్ రెడ్డి,ఈ కార్యక్రమానికి తమ సంపూర్ణ సహకారాన్ని అందించిన విద్య సంస్థల వైస్ చైర్మన్ సర్దార్ గగన్ దీప్ కోహ్లీ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హెచ్ ఎస్ సైని , డైరెక్టర్ డాక్టర్ ఎస్ శ్రీనాథ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ పీ పార్థసారథి, డీన్ఆర్‌డి డాక్టర్ ఎస్వీ రంగనాయకులు లకు ధన్యవాదాలు తెలిపారు.

## మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ టీషర్ట్స్ పంపిణీ

- దాతలు కొత్త పేట రాఘవేందర్ , చాకలి శ్రీనివాస్, బోయిని శ్రీకాంత్




**దోమ ఆగస్ట్ 22 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ పాఠశాలలో స్పోర్ట్స్ టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్ రెడ్డి,రిపోటర్ గోపాల్, నరేష్, వెంకటయ్య, వెంకటేష్, శివకుమార్, హనుమంతు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ వెంటనే కల్పించాలి

- మేడ్చల్ జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు శ్రీనివాస్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** అలియాబాద్ మున్సిపల్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం రోజు అలియాబాద్ గ్రంథా లయం వద్ద యూనియన్ నాయకుడు ఆరోగ్యం ముత్యాలు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు ఈ.ఎస్.ఐ.పి.ఎఫ్ వెంటనే ఇవ్వాలని, గ్రామపంచాయతీ, మున్సిపల్ జీతాలు నాలుగు నెలల బకాయి జీతాలు వెంటనే ఇవ్వాలని ఎన్. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ నాయకులు కృష్ణ,,లలిత,లత , మంజుల , లింగయ్య, మున్సిపల్ కార్మికులు,పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర సిపిఐ ముగింపు సమావేశాలు

- ఎర్ర జెండా నీడ పేదలకు రక్ష
- సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి




**కుత్బుల్లాపూర్ ఆగస్టు 22 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ గాజులరామారంలో సిపిఐ రాష్ట్ర మహాసభలు ఘనంగా ముగిసాయి. సమావేశాలకు ముఖ్యఅతిథిగా జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ శ్రేణులు తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని, పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలలో పార్టీ ప్రాతినిధ్యం పెంచుకోవడం ద్వారా పార్టీని మరింతగా బలోపేతం చేయాలన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన సిపిఐ దేశంలో,రాష్ట్రంలో అధికారంలోకి రాలేదని,తగిన గుర్తింపు రాలేదని విమర్శలు ఉన్నాయని,అయితే భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చరిత్ర కలిగిన ఎర్ర జెండా వద్దకు, సిపిఐ వద్దకు వెళితేనే తమకు నీడ (నివాస స్థలం) దొరుకుతుందనే నమ్మకం నేటికీ పేదల ప్రజలలో ఉండడం సిపిఐ గర్వకారణమన్నారు.ఆ నమ్మకాన్ని కాపాడుకునే విధంగా భూపోరాటాల ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని ఆయన పార్టీ నాయకులకు సూచించారు. రాష్టంలో ధరణి పోయి భూభారతి వచ్చినప్పటీ క్షేత్ర స్థాయిలో పూర్తి స్థాయిలో అమలు కావడం లేదన్నారు. ఇప్పటికీ గ్రామ స్థాయిలో భూ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించే దిశగా ఉద్యమాలు చేపట్టాలన్నారు. కమ్యూనిస్టు పార్టీకి ఉద్యమాలే ఊపిరి అని,తెలంగాణ రాష్ట్రంలో పార్టీని విస్తరించడానికి,బలోపేతం చేసేందుకు చాలా అవకాశాలు ఉన్నాయని,పార్టీని,ప్రజా సంఘాలను బలోపేతం చేసే దిశగా పార్టీ నాయకులు, శ్రేణులు కంకణబద్దులు కావాలన్నారు.బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యం పేరుతో నియతృంత్వ,ఫాసిస్టు పాలనను కొనసాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మతోన్మాదవాది,ఆర్ఎస్ఎస్ వ్యక్తి గత 11 ఏళ్లుగా ఢిల్లీలో ఎర్ర కోటపై జాతీయ జెండాను ఎగురవేయడం ఎంతో దురదృష్టకరమన్నారు.ఈ నేపథ్యంలో బిజెపిని ఎదుర్కొనేందుకు వామపక్ష పార్టీలు ఆచీతూచీ అడుగులు వేయాలని వ్యాఖరించారు. బిజెపి ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా 'బిజెపికి హటావో దేశ్‌కో బచావో'నినాదంతో దేశ వ్యాప్తంగా ప్రచారాన్ని సిపిఐ నిర్వహించిందని గుర్తు చేశారు.

# గో బ్యాక్ మార్వాడి అంటూ ఇబ్రహీంపట్నంలో వ్యాపారుల ర్యాలీ

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22 (జనంసాక్షి):** మార్వాడి వ్యాపారులకు వ్యతిరేకంగా శుక్రవారం ఉదయం పలు వ్యాపారస్తులు ఇబ్రహీంపట్నం కేంద్రంలో ఇందిరాల రమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు మడుపు వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో సాగర్ హైవే, మంచాల రోడ్డు, పాత బస్టాండ్ రోడ్డు లో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీని మార్వాడి హటావో తెలంగాణ బచావో, గో బ్యాక్ మార్వాడి.. సేవ్ తెలంగాణ అంటూ.. నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. అదేవిధంగా ర్యాలీతో వచ్చి ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నార్త్ ఇండియా నుంచి ఇక్కడకు వచ్చి తమకు ఉపాధి లేకుండా చేస్తున్నారని, గోమాత సంరక్షణ పేరిట గోపేడా గోమూత్రం నెయ్యి పాల వ్యాపారం చేస్తూ ఉన్నారు, ఇక్కడ ఉన్న స్థానిక ప్రజలను మోసం చేస్తున్నారని, స్థానికంగా ఉన్న గుడిలలో కూడా బ్రాహ్మణులను అక్కడి నుంచి తీసుకొచ్చి ఇక్కడ పూజలు చేయిస్తున్నారని, హిందూ మతం పేరుతో ఇక్కడ వ్యాపారం చేస్తూ ఇక్కడున్న స్థానికులను వ్యాపారం చేయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మార్వాడీలు అన్ని వ్యాపారాలకు విస్తారిస్తున్నారని, వాళ్ల మనుషులకే ఉద్యోగాలు ఇస్తున్నారని, ప్రజలకు నాసిరకం వస్తువులు అమ్ముతున్నారని పేర్కొన్నారు. మార్వాడి లకు వ్యతిరేకంగా బంద్ కు మద్దతుగా ఇబ్రహీంపట్నం లోని వ్యాపారులైన.. కిరాణా, వస్త్ర,వర్తక,స్వర్ణకార, విశ్వబ్రాహ్మణ, ఇతర వ్యాపా



స్తులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొండ్రు రఘుపతి, భర్తకి జగన్, ఆమదాల యాదగిరి, బండి మహేష్, వర్తక సంఘం అధ్యక్షుడు కిరణప్ప, మొబైల్ సంఘం నాయకులు సాగర్ యాదగిరి, విశ్వకర్మ సంఘం సభ్యులు శ్రీనివాస్, విక్రమ్ చారి, వీరాచారి, హాస్టల్ అసోసియే నాయకులు శ్రీనివాస్, రవి, రామకృష్ణ, మహేష్, గౌడ సంఘం నాయకులు శివకుమార్, వేణుగోపాల్ గౌడ్, శ్రావణ్ కుమార్, వెంకటేష్ , ఆర్యవైశ్య సంఘం నాయకులు బెల్లం పాండు గుప్త,తో పాటు ఇంపారడైజ్ వస్త్ర వ్యాపారుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా సర్కిల్లో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



**కాప్రా, ఆగస్టు (జనంసాక్షి) :** కాప్రా సర్కిల్ జిహెచ్ఎంసి కార్యాలయము డిప్యూటీ కమిషనర్ శ్రీ జగన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంప్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మెడికల్ అండ్ హెల్త్ కార్యాలయం వారి సహకారంతో జరిగింది.ఈ కార్యక్రమంలో దాదాపు 350 మంది పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ చెకప్, టిబి చెకప్ నిమిత్తము ఎక్సరేకులు వంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, కాప్రా సర్కిల్ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ మధుసూదన్ రావు కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రమాదేవి, డాక్టర్ విజయ రాణి డాక్టర్ ప్రసన్న, మేడ్చల్ జిల్లా టిబి ఆఫీసర్ ,టీబీహెచ్వీ రామ్ సింగ్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో టిపి చెకప్ కొరకు ఎక్రేలు తీయడం వివిధ రుగ్మతలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ కాప్రా సర్కిల్ మధుసూదన్, శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ సానిటరీ జవాన్లు ఎస్ఎఫ్ఏలు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వినూత్న ఆలోచనలతో వ్యాపార రంగంలో మంచిలాభాలు

- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ:సుధాకర్ రెడ్డి



**మోమిన్ పేట ఆగస్టు 22 (జనంసాక్షి):** మున్సిపల్ లోని రామయ్య గూడ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన సినీనెస్ట్ ప్రయివేట్ థియేటర్ ను రిబ్బన్ కట్ చేసి గురువారం ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా నిర్వాహకులు రానా మరియు కోటిలింగం లను అభినందించారు కొత్త ఆలోచనలను వ్యాపార రంగంలో ముందుకు తీసుకెళ్తే లాభాలు పొందే అవకాశాలు ఉంటాయని వికారాబాద్ ప్రయివేట్ థియేటర్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో యువ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్, యాదయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలపై గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సమీక్ష




**శామీర్ పేట్ (జనంసాక్షి):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అలియాబాద్ చౌరస్తాలో గల శుభం ఫంక్షన్ హాల్ లో కో- ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ప్రశాంత వాతావరణం లో భక్తులు గణేష్ ఉస్తవాలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ జైపాల్ రెడ్డి, జీనోమ్ వ్యాలీ సీఐ గురవయ్య, శామీర్ పేట్ డీఐ రాజు, ఎస్ఐ లు దశరథ్, శశివర్ధన్ రెడ్డి, తూంకుంట మున్సిపల్ డీఈ సునీత, మూడుచింతలపల్లి మున్సిపల్ మేనేజర్ ఉషా, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ప్రారంభం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**షాబాద్, ఆగస్టు 22 (జనంసాక్షి):** గ్రామాలలో రోడ్డు మార్గం బాగున్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆస్పల్లిగూడెంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఐదు లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్డును మధుసూదన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనుల జాతర కార్యక్రమాన్ని రూపొందించి గ్రామాల రూపురేఖలను మారుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్దార్ నగర్ మార్కెట్ డైరెక్టర్ సంజీవరెడ్డి, ఆస్పల్లిగూడెం మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, పలు శాఖల ప్రభుత్వ అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి

- మాల బస్తి రూ.92 లక్షలు తో జరుగుతున్న డ్రైనేజ్ నిర్మాణ పనులు
- పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ ఆగస్టు 22 (జనంసాక్షి):** ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్ మాల బస్తిలో లో రూ. 92 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.డివిజన్ లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా, ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్, లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి,అలుగులా అనిల్, బూత్కూరు మదన్ గౌడ్, కిషోర్సం,రవి, నర్సింగరావు,వేణు, పద్మారావు, దశరత్,ఆసిఫ్, జాఫర్, ఈహ్వార్,జంగయ్య,ఎల్.నవీన్ కిషోర్,పాల్గొన్నారు.

## బిజేపి నాయకుల ముందస్తు అరెస్ట్



**మల్హర్, ఆగష్టు 22(జనంసాక్షి):** మార్వడిగో బ్యాక్ నీ ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ సెక్రటేరియట్ ముట్టడి పిలుపుని వ్వడం జరిగింది. దానిలో భాగంగా మలహర్ రావు మండలంలోని కొయ్యూర్ పోలీసులు శుక్రవారం బీజేపి నాయకులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్ చెయ్యడాన్ని ఖండించారు. బీజేపి మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్ మాట్లాడుతు మార్వాడీలు మన దేశ ప్రజలే తప్పా పక్క దేశాల నుంచి అక్రమంగా చొరబడిన రోహింగ్యలు మాత్రం కాదని అన్నారు. మార్వాడిలకు అండగా భారతీయ జనతా పార్టీ ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం వరి నాట్లు నడుస్తున్న నేపథ్యంలో మన తెలంగాణలో చాలా మంది బీహారీలు వచ్చి నాట్లు వేస్తున్నారు వారిని కూడాగో బాక్ అంటారా విమర్శించారు. ముందస్తు అరెస్టు అయిన వారిలో ఎస్టి మోర్చ జిల్లా నాయకులు సభవట్ నాగరాజు చౌహాన్, మండల ప్రదాన కార్యదర్శి వెన్నపురెడ్డి తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు వేమునూరి సతీష్ రెడ్డి, తోటపల్లి మహేంధర్ రెడ్డి ఉన్నారు.

## మునిగిన పత్తి పంటలను సందర్శించిన మహాదేవపూర్ మండల బీజేపీ నాయకులు

**కాళేశ్వరం , ఆగస్టు 23 ,(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని అన్నారం, చంద్రుపల్లి తదితర గ్రామాలలో నీట మునిగిన పత్తి పంటలను మండల బీజేపీ ఎస్సి సెల్ అధ్యక్షుడు బుడే శేఖర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు పరిశీలించాలి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి చేనులు అన్నారం బ్యారేజ్ బ్యాక్ వాటర్ వలన ముంపునకు గురై సుమారు 300 ఎకరాలకు పంట నష్టం జరిగింది అని అన్నారు. ఈ 300 ఎకరాలకు నష్టపరిహారం చెల్లిస్తూ ఇలాంటి నష్టం మళ్లీ జరగకుండా శాశ్వత పరిష్కారం చూపే విధంగా బ్యాక్ వాటర్ వచ్చే ప్రాంతంలో కరకట్ట నిర్మించాలని ఈ ప్రాంత ప్రజల తరుపున డిమాండ్ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. నష్టపరిహారం ఎకరానికి 50 వేల చొప్పున చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ప్రస్తుతం మంత్రి గా ప్రభుత్వంలో కూడా ఉన్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం ప్రతిపక్షంలో ఉండి నేను మీకు న్యాయం చేయలేను అని చెప్పారు కానీ ఇప్పుడు పాలక పక్షంలో ఒక మంత్రి గా ఉన్నారు. కాబట్టి ఈ సమయంలో ఈ ప్రాంతానికి న్యాయం చేయలేకపోతే ఇంక మీరు ఎప్పుడు చేస్తారు అని ప్రశ్నించారు. ప్రస్తుత చెన్నూర్ ఎమ్మెల్యేగా, మంత్రి గా ఉన్న వివేక్ వెంకటస్వామి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే ప్రాంత ప్రజల గురించి పోరాటాలు చేశారు. పాలకవర్గంలోకి వచ్చిన తర్వాత ఇక్కడి ప్రజలను మర్చిపోయినట్టుగా అనిపిస్తుంది అని ఆయన అన్నారు. వందల ఎకరాల్లో నష్టం జరిగితే ఒక్క అధికార పార్టీ ప్రజాప్రతినిధి గాని ఏ ఒక్క అధికారి గానీ రైతుల వద్దకు వచ్చి వారిని పరామర్శించి ప్రభుత్వం తరుపున మేమున్నాము అని ఎలాంటి భరోసా కల్పించకపోవడం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం కళ్ళు తెరిచి ఈ ప్రాంత ప్రజలకు జరిగిన నష్టానికి తక్షణమే సహాయం అందించాలని లేనిపక్షంలో భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు, రాస్తారోకోలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్, కార్యదర్శి గోర శ్రీకాంత్, అన్నారం గ్రామ శాఖ అధ్యక్షులు ముల్కల నరేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు గోక లక్ష్మణ్, బండము ఆదిరెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## జానపద దినోత్సవ వేడుకలు



**బెల్లంపల్లి, ఆగష్టు 22, (జనంసాక్షి):** ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్ల మధుకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జానపద కళాకారులకు కొదవలేదని, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వం తరఫున పేద కళాకారులకు వారి పొట్ట నిండే విధంగా జీవనోపాధిని సంఘం కల్పిస్తుందని తెలిపారు. బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు జంజర్ల దినేష్ కుమార్ మాట్లాడు తూ మరుగున పడుతున్నటువంటి జానపద కళలను ప్రోత్సహిం చాల్సిన అవ సం ం ప్రభుత్వం పైన ఉందని, కళాకారులకు జీవనోపాధిని కల్పించాల ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ సీనియర్ కళా కారులు బొంకురి రామచందర్, తోటపల్లి రాజేష్, మిట్టపల్లి మల్లేష్, శనిగరపు రాజేందర్, ఇనుముల రాయమల్లు, పోతర్ల లింగయ్య పాల్గొన్నారు.

## ఘనంగా పనుల జాతర



**బెల్లంపల్లి, ఆగష్టు 22, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలో శుక్రవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం పనుల పండగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. ఈసందర్భంగా నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమమే పనుల జాతర అని అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో గ్రామాల్లో మట్టి రోడ్లు, సీసీ రోడ్లు, పశువులపాకలు, పాఠశాలల మరమ్మతులు, కోళ్ల షెడ్లు వంటి అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడమే పనుల జాతర ప్రధాన లక్ష్యం అన్నారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పనికి హాజరైన కూలీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, ఎంపిడిఓ అబ్దుల్ హై, పంచాయతీరాజ్ ఏఈ మహేందర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రాజన్న యాదవ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్ గ్రామంలో పొలాల పండుగ ఉత్సవాలు



**జైనథ్ ఆగస్టు 22 (జనంసాక్షి):** జైనథ్ మండల కేంద్రంలోని లక్ష్మీపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పొలాల పండుగ అంగరంగ వైభవంగా గ్రామస్తులు బాజా భజంత్రీలతో ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా లోక రఘురాం రెడ్డి పరివార్ ముందు ఎడ్ల జోడి ఎలాగైతే పోతుందో అదే మాదిరిగా ఈ సంవత్సరం కూడా లోక పరివార్ వారి జోడి ముందు వెళ్లడం జరిగింది దానితో గ్రామస్తులు అందరూ సాంప్రదాయ బద్ధంగా పొలాల పండగ జరిగిందని ఎంతో సంతోషిస్తున్నారు ఈ పొలాల పండగ ఇలానే ప్రతి సంవత్సరం జరుపుకోవాలని ఆ గ్రామ కారోబార్ మడవి అశోక్ ఆ భగవంతున్ని అందరూ కలిసిమెలిసి మెలసి ఉండాలని ఆ భగవంతున్ని కారోబార్ మడవి అశోక్ వేడుకున్నారు.

## జాబ్ మేళాకి అనుహ్యా స్పందన




**నస్పూర్ ఆగస్టు 22 (జనంసాక్షి):** నస్పూర్‌లోని సృష్టి ఇనిస్టిట్యూట్, సమర్థనం దివ్యాంగుల సేవా సంస్థ అద్వర్యంలో నిరుద్యోగ యువతి యువకుల కోసం హైదరాబాద్ లోని ప్రముఖ కంపెనీ లతో నిర్వహి ంచిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన రావడం జరగింది.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ట్రస్మ వర్కింగ్ అధ్యక్షుడు మల్లెత్తుల రాజేంద్ర పాణి పాల్గొని మాట్లాడుతు యువత చెడు వ్యసనాలకు లోను కాకుండ మం చి ప్రవుత్తి ని కలిగి ఉండాలనీ ,చిన్న వయసులోనే ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు బాసటగా నిలవాలని జీవితం లో ఉన్నత శిఖరాలను అందుకోవాలన్నారు. నిరుద్యోగులకు ఈ అవకాశం అందించిన సృష్టి ఇనిస్టిట్యూట్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది హాజరు అవ్వగా 30 మందికి ఆఫర్ లెటర్ లను అందించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా అసోసియేటెడ్ అధ్యక్షుడు రేగల్లా ఉపేందర్, మండల అధ్యక్షుడు మైదం రామకృష్ణ,కార్యదర్శి పూట్ల సత్యనారాయణ సృష్టి స్కూల్ కరస్పాండెంట్ అంబాల రాజ్ కుమార్,సమర్థనం రాష్ట్ర కో ఆర్డినేటర్ శ్రావణ్ కుమార్ ,సృష్టి డైరెక్టర్ బింధియా శంకర్, లావణ్య ,శైలజ వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నెన్నెల హెడ్ మాస్టర్‌గా మధు మోహన్



**బెల్లంపల్లి, ఆగష్టు 22, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని హై స్కూల్ హెడ్ మాస్టర్‌గా శుక్రవారం మధు మోహన్ బాధ్యత స్వీకరించారు. నూతనంగా పదవిబాధ్యతలు చేపట్టిన మధు మోహన్ కు ఇంచార్జి హెచ్ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా నూతనంగా పదివి బాధ్యతలు స్వీకరించిన మధు మోహన్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచుతానని, మంచి ఫలితాలు వచ్చేలా అందరితో కలిసి కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధిక మోతాదులో ఎరువులు వాడొద్దు

- బిమిని ఏడిఏ సురేఖ



**బెల్లంపల్లి, ఆగష్టు 22, (జనంసాక్షి):** అధిక మోతాదులో రసాయనిక ఎరువులు వాడొద్దని బిమిని ఏడిఏ సురేఖ అన్నారు. శుక్రవారం ఆమె నెన్నెల మండల కేంద్రంలోని వ్యవసాయ క్షేత్రాలను పర్యటించారు. ఈసందర్భం గా ఆమె మాట్లాడుతూ రైతులు యూరియా ఎకరానికి ఒక బస్తా వాడాలన్నారు. ఎక్కువ యూరియా వాడడం వల్ల పచ్చ దనం పెరిగి పంటను ఆశించే పురుగులు ఉధృతి పెరిగి పురుగు మందులు ఖర్చు పెరు గుతుందన్నారు. దీంతో తెగులు వచ్చే అవకాశం ఉంటుందని, యూరియా ఎకరాకు ఒక బస్త మాత్రమే వాడాలని రైతులకు అవగాహన కల్పించారు. యూరియాతో పాటు ఇతర ఎరువులు ఏదైనా కూడా దఫా దపాలుగా వేసుకోవడం వల్ల మొక్కకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వరిలో నాటు వేసుకునే ముందు ఎకరాకి ఒక బస్తా డిఏపి, అరబస్తా యూరియా, అరబస్తా పొటాషియం కలిపి దమ్ములు వేసుకోవాలని సూచించారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారిణి పుప్పాల సృజన, ఏఈఓ రామచందర్ ఉన్నారు.

# ప్రజల ఆరోగ్యాన్ని రక్షించండి

- జవహర్ నగర్ లో చెత్త లారీల రాకపోకలు నిలిపివేయాలి
- రంగుల శంకర్ రాష్ట్ర అధికార ప్రతినిధి బీజెపి మోర్చా



**జవహార్‌నగర్ ఆగస్టు 22 (జనంసాక్షి):** బాలాజీ నగర్ ప్రధాన రహదారి గుండా జి హెచ్ ఎమ్ సి చెత్త డంపింగ్ లారీలు రాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు మున్సిపల్ అధికారులను కోరారు .చెత్త వాహనాల రాకతో తీవ్ర కాలుష్యం వ్యాపిస్తోందని, ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బీజేపీ ఓబీసీ మోర్చా రంగుల శంకర్ నేత పేర్కొన్నారు. జవహార్‌నగర్ మున్సిపల్ కమిషనర్ వసంత ను కలిసి, ఫైరింగ్ రేంజ్ ఎంట్రెన్స్ కమాన్ నుండి అంబేద్కర్ నగర్ వద్ద చెత్త లారీలు రాకుండా నిషేధ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు."గ్రామ పంచాయతీ స్థాయిలోనే లారీల రాకను నిరోధించిన తీర్మానం ఉన్నప్పటికీ, ఇప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ అయిన తర్వాత అధికారులు ఎందుకు విస్మరించారని" ఆయన ప్రశ్నించారు. తాయి బజార్ వసూళ్లపై శ్రద్ధ చూపే పాలక మండలి ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించకూడదని బీజేపీ నాయకులు హెచ్చరించారు. నిషేధ సూచిక బోర్డులు ఏర్పాటు అయ్యే వరకు చిరు వ్యాపారులు టాక్స్ చెల్లించకూడదని అన్నారు . ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మంచన శ్రావణ్ కుమార్, జిలల తులసిరాం, అమిత్, ప్రశాంత్, హరీష్, ఉదయ్, మనోజ్, రాజేశేఖర్, ప్రదీప్, చింటూ, యుగేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్డెన్ మటన్ అండ్ చికెన్ సెంటర్ లాంఛనంగా ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ఆగస్టు 22 (జనంసాక్షి):**చిల్కానగర్ డివిజన్లోని ప్రశాంత్ నగర్ రిలయన్స్ మార్ట్ పక్కన నూతనంగా ఇబ్రహీం జకీరియా గౌస్ లు ఏర్పాటు చేసిన గోల్డెన్ మటన్ చికెన్ సెంట ర్ ని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించిన లిఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా సొంత వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా గొప్ప విషయమని ప్రజలకు మెరుగైన మరియు సరసమైన ధరలకు మటన్ ని మరియు చికెన్ని అందించాలని అదేవిధంగా వారి వ్యాపారం అంచలంచలుగా ఎదిగి వారు బాగా అభివృద్ధి చెందాలని కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్రెడ్డి, కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్, బజార్ జగన్నాథ్ గౌడ్, రామాంజనేయులు, శ్యామ్ , అసద్ మార్క శీను, ఫారూఖ్, ఉబేద్, రాకేష్ , తిరుపతి సాయికిరణ్ ప్రవీణ్, వాసు, మొదలగువారు పాల్గొన్నారు.

## ఘనంగా ఆకాంక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో పద్మ విభూషినుని జన్మదిన వేడుకలు



**కూకట్పల్లి ఆగస్టు 21(జనంసాక్షి):** ఆల్విన్ కాలనీ న్యూ సాయి నగర్ లోని రాజేశ్వరి ఓల్డ్ ఏజ్ హోమ్ లో మెగాస్టార్ కొణిదల చిరంజీవి జన్మదిన సందర్భంగా వృద్దులకు వికలాంగులకు స్వీట్స్ పళ్లు భోజనాలు ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సి హెచ్ వి రామారావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు చిరంజీవి నిర్వహిస్తున్న చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ఐ బ్యాంక్ మరియు సినీ కార్మికులకు విపత్కర పరిస్థితులలో వారు నిర్వహించే భూరి విరాళాల గురించి వివరించారు చిరంజీవి నిండు నూరేళ్ళ సుఖ సంతోషాలతో జీవిస్తూ అపన్నులకు అభయ హస్తం అందించాలని మరిన్ని సందేశాత్మక చిత్రాలు నిర్మించి ప్రేక్షకులకు అలరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సి హెచ్ వి రామారావు ,దాసరి మురళి,సీనియర్ జర్నలిస్ట్ ఎర్ర యాకన్న,అంజిబాబు,రామోజీ నవీన్,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతర భాగంగా భూమి పూజ కార్యక్రమం

- ఎంపీడీఓ గ్యామా



**దోమ ఆగస్ట్ 22 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఈ రోజు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనుల జాతరలో భాగంగా పనుల పంట అభివృద్ధి, భూ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయ క్షేత్రానికి వెళ్లే రహదారులకు కలవట్లు క్యాటరిన్ షెడ్యూలు బర్రెల షెడ్లు, మేకల షెడ్లు వంటి పనుల జాతర లో భాగంగా మోత్కూర్ లో వ్యవసాయ రైతు మల్లమ్మ /మల్లయ్య భూమి వద్ద పశువుల షెడ్డు భూమి పూజ ఎంపీడీఓ గ్యామా, చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్తపేట ఆనంద్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, కొత్తపేట రాఘవేందర్, చెన్నయ్య, సుధాకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు



**అల్వాల్, ఆగస్ట్ 22(జనంసాక్షి):** వినాయక చవితి పండుగ సమీపిస్తుండటంతో ఆల్వాల్ కొత్త చెరువులో జరిగే గణేష్ నిమజ్జన కార్యక్రమం కోసం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. నిమజ్జనం కోసం వెళ్లే దారిలో రోడ్డుకు అంతరాయం కలిగిస్తున్న చెట్ల కొమ్మలను ఉద్యానశాఖ అధికారి ప్రవీణ పర్యవేక్షణలో సిబ్బంది శుక్రవారం తొలగించారు. ఈ ప్రక్రియలో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించే పెద్ద కొమ్మలు, రహదారి మీద వంగి ఉన్న చిన్నచిన్న కొమ్మలను కూడా పూర్తిగా తొలగించారు.

## జిహెచ్ఎంసి పరిధిలోని ఆస్తి పన్ను పై సమీక్ష

**రాజేంద్రనగర్,ఆగస్టు22(జనంసాక్షి):** రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి ఉప కమిషనర్ సురేందర్ రెడ్డి శుక్రవారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్ ఎంసి పరిధిలోని ప్రాపర్టీ టాక్స్,టిఎల్,జిఐఎస్ లపై నోటీసుల ద్వారా పన్నులు రాబట్టాలని కమిషనర్ వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ,డిఈ, పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలను 33 జిల్లాల వారీగా నిర్వహించాలి

- రాష్ట్ర స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఉషారాణి వినతి పత్రం అందజేత



**యాచారం, ఆగస్టు 22 (జనంసాక్షి):** తెలంగాణ పిడి పీఈటిల రాష్ట్ర అధ్యక్షులు పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపకులు, గల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సాబీర్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఉషారాణిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలను ఉమ్మడి జిల్లాల వారీగా కాకుండా 33 జిల్లాల వారీగా నిర్వహిం చడంతో ఎక్కువ మంది విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర స్థాయిలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులకు అవకాశం లభిస్తోందన్నారు. ఎస్జిఎఫ్ పెండింగ్ నిధులను వెంటనే విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరడంతో పాటు రాష్ట్రంలో క్రీడలు అభివృద్ధి చందేలా ప్రైమరీ స్కూళ్లలో పీఈటీల నియామకం చేపట్టేలా విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించారు.

## నేడు (మాస్) ఆధ్వర్యంలో బీసీల సమావేశం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22 (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మన ఆలోచన సాధన సమితి (మాస్) బీసీల సమావేశం శనివారం ఉదయం 10:30 గంటలకు వైష్ణవి గార్డెన్ లో బీసీల సమా వేశం నిర్వహిస్తున్నామని, మన ఆలోచన సాధన సమితి (మాస్) కార్య నిర్వహకులు పోలోజి చారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమా వేశానికి మాస్ రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగరావు, రాష్ట్ర కమిటీ నాయకులు హాజరై, సామాజికపరంగా, రాజకీయపరంగా, చైతన్యం కావలసిన ఆవశ్యక తను బీసీ నాయకులు వారి అమూల్యమైన సందే శాలను వివరిస్తారని ఆయన అన్నారు.ఈ సమావేశానికి బీసీ కుల సంఘాలు, మేధావులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు పాల్గొని ఐక్యతను జయప్రదం చేయాలని తెలిపారు.

## వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- తుంకుంట మున్సిపల్ కమీషనర్ జ్యోతి



**శామీర్ పేట్ (జనంసాక్షి):** తూంకుంట పురపాలక సంఘ కార్యాలయంలో వినాయక చవితి ఉత్సవ నిర్వహణ మరియు నిమజ్జన ఏర్పాట్లపై పోలీసు,ట్రాఫిక్,ఇరిగేషన్ అధికారులు,విధ్యుత్, ఆర్అండ్‌బి అధికారులు,వైద్య , ఆరోగ్య అధికారులు, మున్సిపల్ లోని అన్నివిభాగాల అధికారులతో సమీక్షా సమా వేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో శామీర్ పేట పెద్ద చెరువు, పురపాలక సంఘ పరిధిలోని వివిధ చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేయడం పై ప్రణాళిక సిద్ధం చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి తెలియజేశారు. అనంతరం అన్ని విభాగాల అధికారులు శామీర్ పేట పెద్ద చెరువు వద్దకు వెళ్ళి క్రేన్లు, బారికేడ్లు, లైటింగ్, అవసరమైన ఏర్పాట్లు చేయడం పై పలువురు అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఆర్ టి ఏ మెంబర్ జైపాల్ రెడ్డి, సీఐ శ్రీనాథ్, ట్రాఫిక్ సీఐ బి.మధుసూదన్, ఎస్సై, శశివర్ధన్ రెడ్డి, ఇరి గేషన్ ఏ ఈ ఈ రాజీవ్ కుమార్ సింగ్,కరెంట్ ఏ ఈ రాఘువేంద్ర, మెడికల్ ఆఫీసర్ విజయ నిర్మల, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాస శివరాత్రి పూజలు



**శామీర్ పేట (జనంసాక్షి):** ఘనంగా మాస శివరాత్రి పూజలను నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో (శివాలయం) ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, అర్చన, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. శామీర్ పేటకు, అలాగే ఉప్పరపల్లి కి చెందిన భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపించారు. భక్తుల సహకారంతో అన్నదానం చేపట్టగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## షాద్ నగర్ డివిజన్ కమిటీ ఎన్నిక



**షాద్ నగర్ (జనంసాక్షి):** టియుడబ్ల్యూజే (ఐజేయు) షాద్ నగర్ ప్రింట్ మీడియా డివిజన్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది షాద్ నగర్ డివిజన్ కమిటీ అధ్య క్షులుగా బూర్గుల ఫణీంద్ర ప్రధాన కార్యద ర్శిగా శివ కుమార్ ను ఏనుకున్నారు ఈ సందర్భంగా విరు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తా మన్నారు..

## అల్వాల్ హైటెన్షన్ రోడ్డులో ప్యాచ్‌వర్క్ పనులు



**అల్వాల్,ఆగస్ట్ 22(జనంసాక్షి):** మచ్చబొల్లారం డివిజన్‌లో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న హైటెన్షన్ రోడ్డులో గుంతలను పూర్చే ప్యాచ్‌వర్క్ పనులను శుక్రవారం డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ పర్యవేక్షించారు. గుంతల కారణంగా రాకపోకలకు ఇబ్బందులు తలెత్తడంతో వెంటనే ప్యాచ్‌వర్క్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, కొండల్‌రెడ్డి, దేవేందర్, వివి రావు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగ్ లో రహదారుల ఆక్రమణల తొలగింపు

- **కమిషనర్ ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ అధికారుల చర్యలు**




**రాజేంద్రనగర్, ఆగస్టు22 (జనంసాక్షి):** నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో రహదారుల ఆక్రమణలకు పాల్పడుతూ వాణిజ్య సముదాయాలను ఏర్పాటు చేయవద్దని, ఒకవేళ ఏర్పాటు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనైనా కూల్చి వేస్తామని కమిషనర్ టి.కృష్ణమోహన్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం కమిషనర్ ఆదేశాలతో గిరిగిరి గడ్డ రహదారికి ఇరువైపులా వెలసిన వాణిజ్య వ్యాపార సముదాయాలు, గుడిసెలను భారీ పోలీసుల బలగాల మధ్యటిపిఓ మణిహారిక సమక్షంలో 14 ఆక్రమణలను జెసిబి సహాయంతో నేలమట్టం చేశారు. ఈ ఆక్రమణల తొలగింపు సమయంలో అధికారులకు, స్థానికుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి అదుపు చేశారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్, మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తల ముందస్తు అరెస్టు

- **మండల అధ్యక్షుడు బొంగు మల్లేశం**



**దోమ ఆగస్ట్ 22 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ 42 శాతం బీసీల రిజర్వేషన్ల అమలు విషయంపై రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు సెక్రెటేరి యట్ ముట్టడి కార్యక్రమంలో బాగంగా బీజేపీ పార్టీ దోమ మండల అధ్యక్షులు బొంగు మల్లేశంను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి మాటలు తప్ప చేతలు లేవని ఇది ప్రజా ప్రభుత్వం కాదని చేతకాని ప్రభుత్వమని అన్నారు.

## పనుల జాతర కార్యక్రమంలో భాగంగా
### అంగన్వాడి భవనానికి భూమి పూజ



**కొడంగల్, ఆగస్టు22 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా కొడంగల్ మండలం టేకుల కోడ్ గ్రామపంచాయతీ తండాలో నూతన అంగన్వాడి భవనముకు ముగ్గు వేసి భూమి పూజ చేశారు. అక్కడికి వచ్చిన నాయకులకు అధికారులకు శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యా గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రశాంత్ , ఎంపీడీవో ఉషశ్రీ ,ఎంపీవో జైపాల్ రెడ్డి, ఏపీవో రాములు,స్పెషల్ ఆఫీసర్ రవికిరణ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చైతన్యకుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షుడు తర్య నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, తలారి పాండప్ప, గోవర్ధన్ రెడ్డి, భీమ్ రెడ్డి, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌జికె సమస్యలు పరిష్కరించాలని హనుమంత రెడ్డి ని కోరిన నాయకులు



**నిజాంపేట్ ఆగస్టు 22 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్ప పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం కుతుబుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హనుమంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వారిని సత్కరించారు సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. రాజీవ్ గృహకల్ప కాలనీలో పలు సమస్యల ను వారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందులో ముఖ్యంగా మొదటి సమస్య సిసి రోడ్లు కాలనీ మధ్యలో ఉన్నటువంటి డివైడర్ పై ఉన్న చెత్తాచెదారం తోపాటు రోడ్డు చిన్నగా అయినందున డివైడర్ రెండు వైపులా తగ్గించి చిన్నగా చేయాలని డివైడర్ ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని సాయిబాబా ఆలయం ముందు మొదలై మహాత్మా గాంధీ స్టాచ్ వరకు త్వరలో వినాయక చవితి ఉన్నందున వెంటనే సిసి రోడ్డు, డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు చేయాలని అలాగే చిల్డ్రన్ పార్క్‌లో మల్టీపర్పస్ మినీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయించాలని కోరడం జరిగింది. వెంటనే కొల్లం కొలన్ హనుమంత్ రెడ్డి స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి అంబేద్కర్ విగ్రహం మొదలై 55 బ్లాక్ వరకు సిసి రోడ్డు వెంటనే పనులు మొదలు పెట్టాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను , అలాగే కాంట్రాక్టర్లతో రోడ్డు సమస్యను మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రనాయక్, శేషు ప్రసాద్, సైదులు గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**దోమ ఆగస్ట్ 22 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలో నిఐనాపూర్ గ్రామం లో ప్యాట అంజిలమ్మ అనారోగ్య కారణంతో మృతి చెందారు. మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియల తక్షణ అవసరాల నిమిత్తం కొరకై ఆర్థిక సహాయం అందించిన సమాజ సేవకులు ఆషాన్నా గౌడ్,ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు మరియు నల్ల సాయిలు , పొట్ట అంజిలయ్య, నల్ల నర్సిములు , మేకల శ్రీను, ప్యాట మైబు, రహీమ్ గుడ్ల రాములు, ఎర్ర రాములు, నర్సపోల్ల అంజిలయ్య,పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలను సక్రమంగా జరుపుకోవాలి

- **చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**



**మొయినాబాద్ ఆగస్టు 22 (జనంసాక్షి):** గ్రామాలలో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను అందరూ కలిసి సక్రమంగా చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూధన్రెడ్డిలు అన్నారు. శుక్రవారం వసుల జాతర అనే కార్యక్రమాన్ని మొయినాబాద్ మండలంలో వలు గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నమంగళారంలో వనులు జాతర ర్యాలీ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. బాకారంలో మండల తహసీల్దార్ గౌతమ్ కుమార్, ఫిషర్మెన్ జిల్లా చైర్మన్ మహేందర ముదిరాజ్, చేవెళ్ల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలి గవల్లి శ్రీనివాసయాదవ్ల కలిసి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చిన్నమంగళారంలో అధికారులు మండల అభివృద్ధి అధికా రి సంధ్య, ఎంపీవో వెంకటేశ్వర్రెడ్డి, వంచాయతీ కార్యదర్శి శ్రీలత, సురంగల్ కమ్మరి యాదగిరి చారి హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన, పల్లగొల్ల అశోక్ యాదవ్ హనుమంతు యాదవ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పనులు నాణ్యతగా ఉండాలి

- **కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నయీం**



**కొడంగల్ ఆగస్ట్ 22 (జనంసాక్షి):** కొడంగల్ పట్టణంలో చేపట్టే అభివృద్ధి పనులన్నీ నాణ్యతతో కూడి ఉండాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నహీం అన్నారు. శుక్రవారం కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో డ్రైనేజీ కాల్వ పనులను కొడంగల్ మున్సి పల్ సిబ్బంది హెచ్ఎండిఏ సిబ్బందితో కాలువ పనులను పర్యవేక్షిం చారు.ఈ సందర్భంగా అధికారులకు అనేక సూచనలు చేశారు.కొడంగల్ పట్టణ అధ్యక్షులు కొడంగల్ నయీం , పట్టణ సెక్రెటరీ రాము, కొడంగల్ మున్సిపల్ కమి షనర్ బలరాం నాయక్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని విమర్శించే ముందు
### ఆత్మ పరిశీలన చేసుకోవాలి

- **రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్**



**మొయినాబాద్ ఆగస్టు 22 (జనంసాక్షి) :** 140 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ గురించి కించపరిచి మాట్లాడడం కాదు ఒకసారి కాంగ్రెస్ పార్టీని విమర్శించేముందు ఆయా పార్టీల నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరి సతీష్ అన్నారు. శుక్రవారం ఆయన స్వగ్రామం నక్కలపల్లిని సందర్శించిన సందర్భంగా మాట్లాడు తూ...అవగాహన రాహిత్యంతో కేటీఆర్ కాంగ్రెస్ పార్టీని థర్డ్ క్లాస్ అనడం సరైనది కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ డిస్ట్రేషన్ పార్టీ అని దేశంలోని పేరున్న పార్టీ అని 140సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని విమర్శించే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. రాజకీయ అజ్ఞానంతో కల్వకు ంట్ల చంద్రశేఖర్ రావు అనడం సరైనది కాదని తెలిపారు. స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న పార్టీ కాంగ్రెస్ అని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ అని గుర్తుచేశారు. దేశంలో బ్యాం కులను జాతీయ చేసిన ఘనత కాంగ్రెస్ అని పేర్కొన్నారు. నిరుపేదల కు భూములు పంపిణీ చేసిన చరిత్ర గల పార్టీ అని దేశానికి సాంకేతి కను అందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. దేశంలో ఎన్నో పారిశ్రామిక మార్పులకు పునాదులు వేసిన ఘనత అని సూచించారు. తెలంగాణను ప్రకటించిన తర్వాత కెసిఆర్ సింపతి భోజనం చేసి సోనియా గాంధీ గురించి మాట్లాడిన తీరు కెసిఆర్ కు తెలుసని కేటీఆర్ కు ఏమి తెలుసు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ తోనే కెసిఆర్ కు రాజకీయ భిక్ష పెట్టడం జరిగిందని యూత్ కాంగ్రెస్ గా పని చేసిన కేసీఆర్ కాదా అని తెలిపారు. అనాలోచన చేస్తూ..మాట్లాడడం మాను కోవాలని కాంగ్రెస్ పేదల పక్షాన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటుం దని ఆయన తెలిపారు. ఇక నుంచి కాంగ్రెస్ పార్టీని విమర్శించే ముందు ఆత్మ పరిశీలన చేసుకో వాలని డిమాండ్ చేశారు.

### శబాష్ ఎస్పీ సాబ్...
## భారత నౌకాదళం ప్రశంసలు

- **సత్కార పత్రం అందజేత**



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 22 (జనంసాక్షి):** జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డికి భారత నౌకాదళం నుండి ప్రశంసా పత్రం అందజేశారు. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి చేసిన విశేష సేవలకు గాను భారత నౌకాదళం నుండి ప్రశంసా పత్రం లభించింది. భారత నౌకాదళ ఉప అధిపతి, వైస్ అడ్మిరల్ తరుణ్ సోబ్తి ఈ ప్రశంసా పత్రాన్ని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి కి అందజేశారు. జిల్లా ఎస్పీ నారా యణ రెడ్డి విధి నిర్వహణలో చూపించిన అంకితభావం, నిబద్ధత, వృత్తి నైపుణ్యా నికి ఈ ప్రశంస లభించింది. ఈ గౌరవం పొందడం పట్ల నారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కూడ పాల్గొనడం జరిగింది.

# నిమజ్జనానికి ముందే లడ్డూ వేలం వేయాలి

- పండగ నిర్వహణపై డీఎస్పీతో సమావేశం
- ప్రశాంతంగా జరుపుకునేందుకు సహకారం



**తాండూరు అగస్టు 22(జనంసాక్షి) :** రాబోయే వినాయక చవితి ఉత్సవాలలో మార్పులు చేసేందుకు తాండూరు హిందూ ఉత్సవ కేంద్ర సమితి నిర్ణయించింది. వినాయక చవితిలో ఒక రోజు ముందే లడ్డూల వేలం నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. శుక్రవారం హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమితి గౌరవాధ్యక్షులు రాజుగౌడ్ లడ్డూ వేలంపై అభిప్రాయం తెలిపారు. ఈ సారి ఐదు రోజుల పాటు ప్రతిష్ఠించే వినాయకుల వద్ద ఉంచే లడ్డూలను ఒక రోజు ముందే వేలం నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఒకే రోజు ముందు వేలం నిర్వహించిన లడ్డూలకు నిమజ్జనం రోజు పూజలు నిర్వహించి వేలంలో దక్కించుకున్నవారికి అందించాలని బాగుంటుందని బావిస్తున్నారు. మరోవైపు వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ పై సమితి సభ్యులు తాండూరు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ బాలకృష్ణ రెడ్డితో సమావేశం అయ్యారు. పండగ సందర్భంగా నిర్వహకులు పోలీసుల అమలు చేసే నిబంధనలు పాటించేలా చూడాలని డీఎస్పీ సమితి సభ్యులకు సూచించారు. మండలపాలకు అనుమతులు, డీజే సౌండ్ నిషేధం, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు అన్ని పాటించేలా చూడాలని డీఎస్పీ సమితి సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఇందుకు సమితి సభ్యులు పండగను ప్రశాంతంగా జరుపుకునేలా అన్ని విధాల సహాకారం అందిస్తామని అన్నారు. అదేవిధంగా పండగ నిర్వహణపై శాంతి సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, పట్టణ సీఐ సంతోష్ కుమార్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రొంపల్లి సంతోష్, ఉపాధ్యక్షులు గూలి పరమేశ్వర్ స్వామి, శ్రీకాంత్ రెడ్డి, సహాయ కార్యదర్శులు వెంకటేశం(మిర్చి), మంతన్ గౌడ్ అశోక్, కోట్ల రాజ్ కుమార్, రాజేందర్ రెడ్డి, రజక నర్సింహా, వడ్డె పరమేష్, సాంస్కృతిక కార్యదర్శులు దేవగారి రమేష్, ప్రచార కార్యదర్శులు కుమార్ వాల్మీకీ, గోపాల్ తదితరులు ఉన్నారు.

## పీహెచ్‌డీ పట్టా అందుకున్న పోతిరెడ్డిపల్లి యువకుడు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమంలో ఓయూ వేదికగా కీలక పాత్ర పోషించిన విద్యార్థి నాయకుడు బేగారి విష్ణు పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బేగారి విష్ణు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రొఫెసర్ అమరేందర్ రెడ్డి పర్యవేక్షణలో విష్ణు 'సర్వ శిక్ష అభియాన్: ఇంపాక్ట్ ఆన్ క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇన్ గవర్నమెంట్ స్కూల్స్ ఆఫ్ సంగారెడ్డి డిస్ట్రిక్ట్, తెలంగాణ స్టేట్' అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఇటీవల జరిగిన ఓయూ స్నాతకోత్సవంలో విష్ణుకు గవర్నర్, వీసీ పట్టా అందించారు. తమ గ్రామానికి చెందిన యువకుడు పీహెచ్‌డీ పట్టా పొందడం పోతిరెడ్డిపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



### పోచారం మున్సిపాలిటీ నూతన కమిషనర్ నిత్యానంద్‌ని శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**ఘట్కేసర్, ఆగస్టు 22 (జనం సాక్షి):** మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన నిత్యా నంద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన పలు వురు కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సి పాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఘట్కేసర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేష్. పోచారం మున్సి పాలిటీ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎర్ర మాధవి రాజు, మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్. పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మెట్టు గణేష్ యాదవ్, పోచారం మున్సిపాలిటీ మాజీ కో- ఆప్షన్ ఎండి యూసుఫ్, పోచారం మున్సిపాలిటీ ఎస్సీసెల్ ప్రెసిడెంట్ ఎర్ర రాజు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ గౌడ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ తధితరులు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిశుభాకంక్షలు తెలియజేసారు.

## మాధవ రెడ్డి వంతెన, ఘట్కేసర్ రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలి





**మాజీ చైర్పర్సన్ ముల్లి పావని**

**ఘట్కేసర్, ఆగస్టు 22 (జనం సాక్షి):**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలోని మాధవ రెడ్డి వంతెనపై విద్యుత్ స్తంభాలకు బంచ్ వైర్ ఏర్పాటు చేసే పనులను మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ శుక్రవారం పరిశీలించారు. వర్షాల వల్ల విద్యుత్ వైర్లు, లైట్లు రస్ట్‌తో దెబ్బతిని, వంతెన అంధకారంలో మునిగిపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న ముల్లి పావని, కమిషనర్, ఏఇల దృష్టికి తీసుకెళ్లారు. వారు వెంటనే స్పందించి, మున్సిపల్ సిబ్బందితో కలిసి బంచ్ వైర్ ఏర్పాటు, రస్ట్ శుభ్రపరిచి మరమ్మతులు చేయించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అదే రోజు, ఘట్కేసర్ ప్రధాన రహదారిపై నూతనంగా వేస్తున్న బీటీ రోడ్డు పనులను కూడా ముల్లి పావని పరిశీలించారు.

రోడ్డు మరమ్మతుల వల్ల దుమ్ము, ధూళితో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, జెర్మన్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్, హెచ్ఆర్‌డీసీ అధికారులను కోరారు. రానున్న రోజుల్లో ప్రయాణికులు, పాదాచారులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలు సహకరించాలని సూచించా రు. ఈ కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, స్థానికులు నర్సింహా చారి, ప్రభాకర్, లక్ష్మణ్, రమేష్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



# సీపీఐ అగ్రనేత సురవరం కన్నుమూత

**హైదరాబాద్, ఆగస్టు 22 :** సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి (83) కన్నుమూశారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. హైదరాబాద్ శివారులో జరుగుతున్న సీపీఐ రాష్ట్ర మహాసభలు నూతన కమిటీ ఎన్నికతో శుక్రవారం ముగియగా, సురవరం మరణ వార్త తెలియడంతో నాయకులు, కార్యకర్తలు విషాదంలో మునిగారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి, పొన్నం, కాంగ్రెస్ నేత జానారెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్, ఎంపీ రఘువీర్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ సంతాపం తెలిపారు. 1942 మార్చి 25న మహబూబ్‌నగర్ జిల్లా కొండ్రావుపల్లిలో జన్మించిన సురవరం, 1998, 2004లో నల్లగొండ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. సీపీఐ విద్యార్థి విభాగం ఏఐఎస్ఎఫ్ నుంచి రాజకీయ జీవితం ప్రారంభించి, 2012-2019 వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. చంద్ర రాజేశ్వర్‌రావు తర్వాత ఈ పదవి చేపట్టిన రెండో తెలుగు వ్యక్తిగా నిలిచారు. కర్నూలు ఉస్మానియా కళాశాలలో బీఏ, ఓయూలో ఎల్ఎల్‌బీ పట్టాలు పొందారు. 1974లో విజయలక్ష్మితో వివాహం జరిగింది, వీరికి ఇద్దరు కుమారులు. సురవరం తండ్రి వెంకట్రామిరెడ్డి స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. సురవరం ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

1950ల చివరలో కర్నూలులో పాఠశాలలకు సౌకర్యాలు డిమాండ్ చేస్తూ సామాజిక, రాజకీయ కార్యకలాపాల్లో చేరారు. 1960లో ఏఐఎస్ఎఫ్ కర్నూలు శాఖలో పదవి చేపట్టి, 1966లో దాని ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1970లో న్యూఢిల్లీలో ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. 1971లో సీపీఐ జాతీయ మండలికి ఎన్నికయ్యారు. 1998లో నల్లగొండ నుంచి 12వ లోక్‌సభకు, 2004లో 14వ లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీపీఐ కార్యదర్శిగా, మానవ వనరుల అభివృద్ధి, ఔషధ ధర నియంత్రణ, ఆర్థిక మంత్రిత్వ శాఖలలో సలహాదారుగా, వక్ఫ్, గ్రామీణాభివృద్ధి, హౌస్, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖల కమిటీలలో సభ్యుడిగా, కార్మిక సంఘం చైర్మన్‌గా పనిచేశారు.

సురవరం కమ్యూనిస్టు పార్టీల విలీనం కోసం ఎప్పుడూ కృషి చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సురవరం గొప్ప కమ్యూనిస్టు యోధుడని, తెలంగాణ ఉద్యమానికి మద్దతు ఇచ్చిన నాయకుడని కొనియాడారు. హరీశ్‌రావు, వారి ప్రజాసేవ, ఉద్యమపంథా చిరస్మరణీయమని, బోయినపల్లి వినోద్‌కుమార్ ఐదు దశాబ్దాల అనుబంధాన్ని స్మరించారు. కేసీఆర్ సురవరంను తెలంగాణ మట్టిబిడ్డగా, మార్క్సిస్టు ప్రజానేతగా అభివర్ణించి, ఉద్యమ సమయంలోని అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా పన్నుల జాతరను గ్రామీణ ప్రాంతాల ప్రజలు అందరూ చేసుకోవాలి

### మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి



**మోమిన్ పేట ఆగస్టు 22( జనం సాక్షి) :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రవేశపెట్టిన పనుల జాతర ప్రారంభోత్సవ కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని మౌలిక వసతులు ఇంకుడు గుంతలు పశువుల పాక సిసి రోడ్లు అంతర్గత రోడ్లు నిర్మించుకోవాలని మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మోమిన్ పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ సిరాజుద్దీన్ లు పేర్కొన్నారు గురువారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర కార్యక్రమం అన్ని గ్రామాల్లో ని అభివృద్ధి పనుల కోసం శ్రీకారం చుట్టిందని గ్రామీణ ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సదానందం ఎంపీడీవో విజయలక్ష్మి పంచాయతీ కార్యదర్శులు సుగుణ స్వప్న యాదగిరి ఎపిఎం శంకర్ గౌడ్ కార్యాలయ సిబ్బంది హరీష్ కుమార్ ఇతర అధికారులు మేకవనంపల్లి మరియు మొమిన్ పేట్ గ్రామ పంచాయతీలలో సోక్ పిట్స్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తమ కార్మికులకు సన్మానం నిర్వహించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా పరిశీలించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు టి ఏ లు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

### సబ్ కలెక్టర్ నుమర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ కమిషనర్ యాదగిరి.



**తాండూరు అగస్టు 22(జనంసాక్షి)** గత రెండు రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యత లు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ యాదగిరి శుక్రవారం పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాల యంలో సభ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్‌ను నూతన మున్సిపల్ కమిషనర్ యాదగిరి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఉమా శకర్ ప్రసాద్ మాట్లాడుతూ వీధులలో ఎలాంటి ఆటంకాలు రాకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. తోటి సిబ్బందితో కలిసిమెలిసి పనిచేయాలన్నారు. అదేవిధంగా పట్టణ ప్రజలకు విధిగా సేవలందించాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కరించేందుకు ప్రతిరోజు అందుబాటులో ఉండాలన్నారు.

# గ్రామీణాభివృద్ధి పనులు ప్రారంభం

- పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం
- ఇంకుడు గుంతల నిర్మాణానికి భూమి పూజ



**తలకొండపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పంచాయ తీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి,తో పాటు పలు గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఏపీవో కృష్ణ,ఈసీ కృష్ణ,గ్రామపంచాయతీ కార్యదర్శులు మహేందర్, యాదగిరి పేర్కొన్నారు. పనుల జాతర పథకంలో భాగంగా గ్రామంలో కాలే కృష్ణయ్య ఇంటి ఆవరణంలో ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమానికి నాయకులతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా ఇందిరా మహిళా శక్తి భరోసా కింద పలు జీవనోపాధి అభివృద్ధికి సంబంధించిన పశువుల కొట్టాలు,కోళ్ల షెడ్లు,నూతన వ్యవసాయ బావుల నిర్మాణం, పండ్లతోటల పెంపకం, ఇంకుడు గుంతలు, వానపాముల ద్వారా ఎరువుల తయారీ, ఫారమ్ పాండ్స్,నిర్మాణాలను ప్రజలు నిర్మించు కోవచ్చు అని,ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం గ్రామసభ నిర్వహించారు.పలు గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో ఎక్కువ రోజులు పనిచేసిన కూలీలను,పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎమిరెడ్డి భగవాన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ధ్యాసమోని చంద్రయ్య,మాజీ ఎంపిటిసి పెంటమ్మ రామస్వామి,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు తూర్పు శ్రీను, రామస్వామి, టిఎ.లతా రాణి,ఫీల్డ్ అసిస్టెంట్ కాలే కృష్ణ, నాయకులు రవి కిరణ్ రెడ్డి, ఆంజనేయులు, సత్యనారి, జాజాల నరేష్, శ్రీను, బాబా, మహేష్, శ్రీశైలం శేఖర్, ప్రవీణ్, కుమార్, వెంకటయ్య, జంగయ్య, కాలే ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం కల్పించాలి

**బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు నాగారం మల్లేశం**

**తాండూరు అగస్టు 22(జనంసాక్షి) :** ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులను దృష్టిలో పెట్టుకొని మౌలిక సదుపాయాలు కల్పించాలని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు నాగారం మల్లేశం పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో సూపరిడెంట్ అందుబాటులో లేనందున డాక్టర్ ఆనంద్ రెడ్డికి బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా ఆసుపత్రికి లో సుచి శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు .ఈ కార్యక్రమంలో బంటారంభద్రేశ్వర్ చిదిరి ప్రకాష్ దోమ కృష్ణ అంతరం కిరణ్ కుమార్ కందనెల్లి



సంగమేశ్వర్ ప్రహ్లాద్ జాదవ్ బండారి శ్రీకాంత్ షాబుద్దీన్ బబ్లు సతీష్ పాల్గొనడం జరిగింది

# కోర్టు స్టే ఉన్నా..!


## గుర్తు తెలియని వ్యక్తి పేరు నుండి భూమి విరసత్

- వర్జినల్ పట్టాదారుడి పేరు మార్చి..!
- డూప్లికేట్ పట్టాదారుడి పేరు చేర్చి..!
- తహశీల్దార్ ముందు కన్నీళ్లు పెట్టుకున్నా బాధితులు..!





**రంగారెడ్డిజిల్లా ప్రతినిథి: (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంలోని అధికారులకు కోర్టుల మీద చట్టాలమీద పేద ప్రజల మీద ఎలాంటి గౌరవం గాని జవాబుదారీ తనంగాని ఏ మాత్రం లేదు కేవలం అధికారం డబ్బులు ఉన్న వారి మీదనే ప్రేమ గౌరవం ఉన్నట్లు కనిపిస్తుంది ఇందుకు నిదర్శనం ఫరూక్ నగర్ మండలంలోని వెల్జర్ల గ్రామ శివారు సూర్యరావు నగర్ లోని సర్వే నంబర్ 40/ఇ లో మొత్తం విస్తీర్ణం 2 ఎకరాల 39 గుంటల భూమిపై పల్లటి జగదీశ్వర్ కు మరో వర్గానికి షాద్ నగర్ అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టులో వివాదం కొనసాగుతుంది ఈ భూమిపై కోర్టు స్టే ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఇచ్చింది ఎలాంటి క్రయవిక్రయాలు జరగకూడదని తేదీ 2/5/2025 నాడు స్టే ఇచ్చిన కూడా ఫరూక్ నగర్ మండల రెవెన్యూ అధికారులు దాన్ని పక్కన పెట్టేసి భూభారతిలో కోర్టు స్టే ఇంజక్షన్ ఆర్డర్ అని నమోదు అయ్యి ఉన్న కూడా భూభారతిలో ఒరిజినల్ పట్టాదారుని పేరు మార్చి గుర్తు తెలియని మరొకరి పేరును చేర్చి భూమి విరసత్ చేశారు దీంతో బాధితులు మండల తహశీల్దార్ ముందు కన్నీళ్లు పెట్టుకున్నారు ఫరూక్ నగర్ మండల రెవెన్యూ సిబ్బందిపై ఇప్పటికే రకరకాల విమర్శలు వెళ్లువెత్తుతున్నాయి చాలా కాలంగా ఇక్కడే తీష్టవేసి వసూళ్లకు పాల్పడుతున్నారన్న విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.







## వినాయక ఉత్సవాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడండి

**సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్.**



**తాండూరు అగస్టు 22(జనంసాక్షి) :** రాబోయే వినాయక ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సబ్ కలెక్టర్ కుమార్ శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు.శుక్రవారంపట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో గణేశ్ చతుర్థి సందర్భంగా సబ్ కలెక్టర్ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులు మరియు హిందూ ఉత్సవ కమిటి అధ్యక్ష కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.అదేవిధంగా నిమజ్జనం రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించాలని పోలీస్ శాఖకు ఆదేశించారు. నిమజ్జన ఊరేగింపులో భక్తులు సమన్వయం పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. నిమజ్జనానికి ముందే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఆయా శాఖలకు సంబదించిన ఆదికారులు , హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# అల్వాల్‌లో ఘనంగా శ్రీ మహాలక్ష్మి పూజలు



**అల్వాల్, ఆగస్ట్ 22(జనంసాక్షి) :** శ్రావణ చివరి శుక్రవారం సందర్భంగా భారతీనగర్‌లోని శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో ప్రత్యేక పూజలు శుక్రవారంతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మర్రి మమతారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. మమతారెడ్డి అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించగా, ఆలయ కమిటీ సభ్యులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఇక అల్వాల్ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ సుదర్శన మహాయజ్ఞం శుక్రవారంతో ముగిసింది. యజ్ఞ సమాప్తి సందర్భంగా మమతారెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, ఆలయ వంశపారంపర్య ట్రస్టు చైర్మన్ రాజా సంజయ్, కార్యనిర్వాహణాధికారి మఠం వీరేశం పాల్గొన్నారు. ఆచార్యులు విజయసారథి, అర్చకులు రఘు పంతులు, శీను పంతులు, వంశీ పంతులు క్రతువును నిర్వహించగా, భక్తులు సురేందర్‌రెడ్డి, శివరామకృష్ణ, రాము పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంతము వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలు

**- పాల్గొన్న మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,**
**మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి.**



**ఘట్కేసర్ :** త్రైత సిద్ధాంతము వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాల్లో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని బాలాజి నగర్ కాలనిలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గోని స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించండని శ్రీ కృష్ణుని అశీసులు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్, ప్రజాప్రతి నిధులు నాయకులు కార్యకర్తలు మరియు కాలని వాసులు శ్రీ కృష్ణ భక్తులు పాల్గొన్నారు.